తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శుక్రవారం, జూన్ 20, 2025 | సంపుటి-1 సంచిక-190 పేజీలు- 12
The Largest Readers Local Digital Daily

## పెండింగ్ కేసుల ఛేదనకు ప్రణాళిక మస్ట్

- విధి నిర్వాహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డ్ లు అందజేత
- మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ.పరితోష్ పంకజ్

సైబర్ క్రైమ్ గురించి ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

5






# లంచం.. సర్కార్ ఆఫీసుల్లో లాంచనం!

లంచం..లంచం...ప్రభుత్వ శాఖల్లో ఏ స్థాయిలో చూసినా, ఏ నోట విన్నా ఇదే పదం..పచ్చనోటు లేనిదే ఫైలు కదలడం లేదు..నెలనెలా వేలకువేలు జీతాలు తీసుకుంటున్న ఉద్యోగులు...అక్రమార్జన కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. అవకాశం దొరికిందంటే అందినకాడికి దండుకుందామని అక్రమ మార్గాలను ఎంచుకుంటున్నారు.. ఇందుకోసం ప్రతి పనికి ఓ రేటు నిర్ణయిస్తున్నారు.. వారు అడిగినంత ఇచ్చుకోకపోతే పని కావడం లేదు..ఇదీ జిల్లాలో పలు శాఖల్లో నడుస్తున్న తంతు.. వారి వేధింపులు తాళలేక, అడిగినంత ఇచ్చుకోలేక విధిలేని పరిస్థితుల్లో బాధితులు ఏసీబీ గడప తొక్కుతున్నారు. అవినీతి నిరోధక శాఖకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడి జైలుపాలవుతున్నా సదరు వ్యక్తుల్లో మార్పు రావడం లేదు..జైలుకు వెళ్ళడం, బెయిల్‌పై రావడం.. తిరిగి విధుల్లో చేరడం ఒక ప్రక్రియగా మారిపోయింది.. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రభుత్వ కార్యాలయాల్లో డబ్బులు ఇవ్వనిదే ఫైల్ కదలని దుస్థితి నెలకొందనే ఆరోపణలు మెండుగా వినిపిస్తున్నాయి.(నారాయణఖేడ్-సిరిన్యూస్)



## పచ్చ నోటు లేకుంటే పక్కకు కదలని ఫైల్

- నారాయణఖేడ్ లేబర్ ఆఫీసులో లంచావతారులు
- దృష్టిపెట్టని ఏసీబీ అధికారులు
- నష్టపోతున్న కార్మికులు
- అధికారిని నిలదీసిన నాయకులు, లబ్దిదారులు

3



## జూట ముచ్చట్ల రేవంత్ రెడ్డి

- తన సీటు కాపాడుకోవడానికి ఢిల్లీ యాత్రలు
- అపర భగీరథులు కేసీఆర్, హరీష్ రావులు
- డైవర్షన్ పాలిటిక్స్ పక్కన పెట్టి రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేయాలి
- తెలంగాణ రాష్ట్ర నీటి వాటాను కాపాడే తపన లేదు
- కేసీఆర్ పోరాటం చేసి తెలంగాణ సాధించారు
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ, నాయకులు పాల సాయిరాం

2

## టోల్ ప్లాజా పేరుతో టోల్ ట్యాక్స్ బాదుడు

- గుమ్మడిదలలో దిగు ప్రయాణికునికి టోల్ టాక్స్
- ఇది పల్లె వెలుగు లాంటి ఎక్స్ ప్రెస్ బస్సు
- ఆర్డినరీ బస్సుకు ఎక్స్ ప్రెస్ బోర్డు, చార్జీలు
- ప్రయాణికులతో చెలగాట మాడుతున్న నర్సాపూర్ డిపో
- ప్రయాణికులు అంటే అంత చులకన?
- దయదీన స్థితిలో ప్రయాణికులు

6



## భూ భారతితోనే సమస్యలు పరిష్కారం

- జిల్లాలో రెవెన్యూ సదస్సులు 90శాతం పూర్తి
- 342 గ్రామాలలో గ్రామసభలు
- 28,118 దరఖాస్తులు స్వీకరణ
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

3





# జూట ముచ్చట్ల రేవంత్ రెడ్డి

- తన సీటు కాపాడుకోవడానికి ఢిల్లీ యాత్రలు
- అపర భగీరథులు కెసిఆర్, హరీష్ రావు లు

**సిద్ధిపేట జిల్లా, జూన్ 19 (సిరి న్యూస్)** పచ్చి అబద్ధాలతో తన కుర్చీని కాపాడుకోవడానికి నిరంతరం ప్రయత్నం చేస్తున్న జూట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయితే నిరంతరం ప్రజల కోసం ఆలోచించే వ్యక్తి కేసీఆర్ అని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ, నాయకులు పాల సాయిరాంలు ఆరోపించారు. నల్లమల తెలంగాణలో ఉందో, రాయల సీమలో ఉందో తెలియని వ్యక్తి తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉండడం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం అన్నారు. కెసిఆర్,హరీష్ రావులు అపర భగీరథులని వారి మీద అసత్యాలు మాట్లాడితే ప్రజలు తగిన బుద్ధి చెపుతారని హెచ్చరించారు.జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి వారు మాట్లాడారు. నాడు జరిగిన అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ లో కేసీఆర్ మాట్లాడిన మాటలను దురుద్దేశపూర్వకంగా రేవంత్ రెడ్డి వక్రీకరిస్తున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి రాజకీయ ప్రయోజనాలే తప్ప తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు పట్టవన్నారు. తెలంగాణ రాష్ట్ర నీటి వాటాను కాపాడే తపన రేవంత్ రెడ్డికి ఏమాత్రం లేదన్నారు. తెలంగాణ ప్రాంతం మీద కేసీఆర్ కు ఉన్నంత ప్రేమ రేవంత్ రెడ్డికి ఉంటుందని ప్రజలు ఎవరూ భావించడం లేదన్నారు. తెలంగాణ ఉద్యమం ప్రారంభమైందే నీళ్లు, నిధులు, నియామకాలు అనే అంశాలపై అని, వీటన్నిటికోసమే కేసీఆర్ పోరాటం చేసి తెలంగాణ సాధించారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ నాయకులు పాల సాయిరాం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాఠశాలలో పాఠాలు చెప్పిన బిజెపి ప్రధాని మోదీ, కళాశాలలో పాఠాలు చెప్పిన ఆంధ్రప్రదేశ్ టీడీపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ల డైరెక్షన్లోనే నిన్న ముఖ్యమంత్రి ప్రెస్ మీట్ జరిగిందన్నారు. అఖిలపక్ష సమావేశానికి ఎమ్మెల్యేలకు అవకాశం కల్పిస్తే హరీష్ రావు, కేటీఆర్ లు అడిగే ప్రశ్నలకు తాము సమాధానం చెప్పలేమనే భయంతోనే అఖిల పక్షం సమావేశానికి ఎమ్మెల్యేలకు అవకాశం కల్పించలేదని ఆరోపించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ పక్కన పెట్టి రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేయాలని సూచించారు. రేవంత్ రెడ్డి కి బడే బాయ్ అయిన మోడీకి, గురువైన చంద్రబాబుకు మేలు చేసేందుకు రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాష్ట్రానికి అప్పులయ్యాయి, అప్పు కోసం వెళితే చెప్పులు ఎత్తుకుపోయే వాడిలా చూస్తున్నారు అని చెప్పి తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ను రేవంత్ రెడ్డి దెబ్బతీశారని,ఇప్పటికైనా ఆరోపణలు,విమర్శలు మానుకొని ప్రజా రంజక పాలన కొనసాగించాలని హితవు పలికారు. ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాణిక్య రెడ్డి, సోమిరెడ్డి, మోహన్ లాల్, ఎల్లారెడ్డి, ఆంజనేయులు, కనకరాజు, యాదగిరి, రమేష్, సాయి చరణ్, ప్రశాంత్ పలువురు పాల్గొన్నారు.



# భావి ప్రధాని రాహుల్

- కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం
- నియోజకవర్గ వ్యాప్తంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు
- ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్ల, బ్రేడ్స్ పంపిణీ చేసిన నేతలు



**సిద్ధిపేట జిల్లా, జూన్ 19 (సిరి న్యూస్)** లోక్ సభ ప్రతిపక్ష నేత,భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తల తో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్స్ తో పాటు వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గొడుగులను, మానసిక వికలాంగుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. అంతేకాకుండా భారత్ జోడో పేరుతో దేశ చరిత్ర లోనే ఏ నాయకుడు చేయని విధంగా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి ప్రజల కష్టసుఖాలు తెలుసుకున్న నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ఆయన పదికాలాలపాటు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని,కాంగ్రెస్ తోనే సబ్బండ వర్గాల మేలు జరుగుతుందని,అందు కోసం రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కంకణ బద్ధులై పనిచేయాలని కోరారు.

# బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు అన్యాయం

- ప్రాజెక్టును అడ్డుకోవడంలో విఫలమైన సీఎం

**సిద్ధిపేట జిల్లా, జూన్ 19 సిరి న్యూస్)** గోదావరి నదిపై నిర్మించాలని చూస్తున్న బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరుగుతుందని చిన్న కోడూరు మండల బిఆర్ఎస్ నేతలు ఆరోపించారు.మండల కేంద్రంలో జరిగిన పత్రికా సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్,మండల నాయకులు మాట్లాడుతూ బనకచర్ల ప్రాజెక్టు ద్వారా తెలంగాణ రైతాంగానికి తీరని అన్యాయం జరగబోతంది అని తెలిసి కూడా అడ్డుకోవడం చేతకాక రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానితనంతో బిఆర్ఎస్ పైన, కెసిఆర్, హరీష్ రావు ల పైన నెపం నెట్టి రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తోందని విమర్శించారు. రేవంత్ రెడ్డి కి గాని,కాంగ్రెస్ నాయకుల కు గాని,సాగునీటి ప్రాజెక్టుల పైన రైతుల ప్రయోజనాల పైన గాని, భవిష్యత్ లో తెలంగాణ రాష్ట్రానికి సంబందించిన అవసరాల పైన ఎలాంటి అవగాహన లేక.. పాలన చేతకాక.. ఎన్నికల ముందు ఇచ్చిన గ్యారంటీలు అమలు చేయలేక మాపై బురదజల్లే ప్రయత్నాన్ని మానుకోవాలని హితవు పలిచారు. ఈ సమావేశంలో పి ఏ సి ఎస్ చైర్మన్ కనకరాజు, ఉమేష్ చంద్ర, కాల్వ ఎల్లయ్య, పానుగంటి రమేష్, కుంటయ్య, మొండయ్య, గుండెల్లి వేణు, గుజ్జ రాజు, రాజశేఖర్ రెడ్డి, మన్నే ఆనంద్, కన్నె బోయినరాజు, దేవేందర్, ముస్మిరిసాయి పాల్గొన్నారు.



# మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించాలి

- ఈవ్ టీజింగ్ కు పాల్పడితేకఠిన చర్యలు తప్పవు
- సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి
- సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ



**సిద్దిపేట జిల్లా, జూన్ 19 (సిరి న్యూస్)** యువతులు మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించాలని పోలీస్ కమిషనర్ అనురాధ కోరారు. షీటీమ్, భరోసా సిబ్బందితొ మహిళల, పిల్లల రక్షణ గురించి తీసుకుంటున్న చర్యల గురించి పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. షీటీమ్, భరోసా సెంటర్ సిబ్బంది, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని కోరారు. ఈవ్ టీజింగ్ కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,బాలికల, యువతుల, మహిళల రక్షణే మన ప్రథమ కర్తవ్యమన్నారు. ఎప్పుడు ఏ సమయంలో ఫోన్ వచ్చిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకోవాలన్నారు. ప్రజలకు, విద్యార్థిని విద్యార్థులకు నూతన చట్టాల గురించి అవగాహన కల్పించి, క్రైమ్ రేట్ తగ్గించాలన్నారు. గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి పిల్లలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని,పిల్లల, మహిళల రక్షణకు మేమున్నామని పూర్తి నమ్మకం, భరోసా కల్పించాలని కోరారు. హాట్ స్పాట్స్ రోజుకు మూడు, నాలు గు సార్లు సందర్శించాలని, హాట్స్పాట్స్ పై నిఘా మరింత పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, యాంటీ హ్యూమన్ ట్రాఫి కింగ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్, ఎస్ఐ పరశురామ్, సిదిపేట, గజ్వేల్, హుస్నాబాద్, మూడు డివిజన్ల షీటీమ్ సిబ్బంది, సిద్ధిపేట భరోసా సెంటర్, సిబ్బంది పాల్గొన్నారు.

# లంచం.. సర్కార్ ఆఫీసుల్లో లాంచనం!



లంచం..లంచం...ప్రభుత్వ శాఖల్లో ఏ స్థాయిలో చూసినా, ఏ నోట విన్నా ఇదే పదం..పచ్చనోటు లేనిదే ఫైలు కదలడం లేదు..నెలనెలా వేలకువేలు జీతాలు తీసుకుంటున్న ఉద్యోగులు...అక్రమార్జన కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. అవకాశం దొరికిందంటే అందినకాడికి దండుకుందామని అక్రమ మార్గాలను ఎంచుకుంటున్నారు..ఇందుకోసం ప్రతి పనికి ఓ రేటు నిర్ణయిస్తున్నారు.. వారు అడిగినంత ఇచ్చుకోకపోతే పని కావడం లేదు..ఇదీ జిల్లాలో పలు శాఖల్లో నడుస్తున్న తంతు..వారి వేధింపులు తాళలేక, అడిగినంత ఇచ్చుకో లేక విధిలేని పరిస్థితుల్లో బాధితులు ఏసీబీ గడప తొక్కుతున్నారు. అవినీతి నిరోధక శాఖకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడి జైలుపాలవుతున్నా సదరు వ్యక్తుల్లో మార్పు రావడం లేదు..జైలుకు వెళ్ళడం, బెయిల్‌పై రావడం..తిరిగి విధుల్లో చేరడం ఒక ప్రక్రియగా మారిపోయింది.. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రభుత్వ కార్యాలయాల్లో డబ్బులు ఇవ్వనిదే ఫైల్ కదలని దుస్థితి నెలకొందనే ఆరోపణలు మెండుగా వినిపిస్తున్నాయి..

(నారాయణఖేడ్-సిరిన్యూస్)

## పచ్చ నోటు లేకుంటే పక్కకు కదలని ఫైల్

- నారాయణఖేడ్ లేబర్ ఆఫీసులో లంచావతారులు
- దృష్టిపెట్టని ఏసీబీ అధికారులు
- నష్టపోతున్న కార్మికులు
- అధికారిని నిలదీసిన నాయకులు, లబ్దిదారులు







నారాయణఖేడ్ ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ పని కావాలన్నా పైసా వసూల్ విధానం కొనసాగుతుంది. పచ్చ నోటు లేకుంటే ఫైల్ కదలని దుస్థితి నారాయణఖేడ్ లేబర్ కార్యాలయంలో నిత్యం కనిపించే దృశ్యాలు. ఏసీబీ అధికారుల పనితనానికి. ఉన్నతాధికారుల చిత్తశుద్ధిని ప్రశ్నించే ఈ వ్యవహారం పలు విమర్శలకు తావిస్తోంది. ఓవైపు ప్రభుత్వం వివిధ పథకాలతో జనాలను ఆదుకునేందుకు ముందుకు సాగుతుంటే, తమ విధానాలతో సర్కారీ నౌకరులు జనాల జీవితాలతో ఓ ఆట ఆడుకుంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలను ముక్కు పిండి పైసా వసూలు చేస్తున్న ఘటనాలు ఇటీవల మితిమీరి పోతున్నాయి. నారాయణ ఖేడ్ ప్రాంతంలో ఎక్కువ శాతం కార్మికులు, వ్యవసాయం కూలీలుగా జీవిస్తున్నారు. కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాల్సిన కార్మిక శాఖ అధికారి ప్రతి పనికి ముడుపులు ఇవ్వాలని వేధించడమే కాకుండా పనుల కోసం నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నాడంటూ లబ్దిదారులు ఆరోపిస్తున్నారు.

### లేబర్ అధికారి నిలదీత...

నారాయణఖేడ్ సహాయ కార్మిక శాఖ అధికారిని గురువారం లబ్ధిదారులు నిలదీశారు. కార్మికుల కుటుంబాల సమస్యలకు, ప్రసవానికి సంబంధించి ప్రభుత్వం ద్వారా ఇప్పించాల్సిన ప్రోత్సాహం కోసం ముడుపులు అడుగుతున్నాడని ఆరోపించారు. అయినప్పటికీ ఎంతోకొంత ముట్టజెప్పినా కార్యాలయానికి సక్రమంగా రాకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ పలువురు నిలదీశారు. స్కూలు బస్సుల యజమానులకు కూడా లేబర్ లైసెన్సుల కోసం ముడుపులు అడుగుతున్నారని పలువురు ప్రైవేటు పాఠశాలల యజమానులు ఆరోపిస్తున్నారు. బాధితులు కార్మిక శాఖ అధికారిపై కాంగ్రెస్ నాయకులకు ఫిర్యాదు చేయడంతో ఆ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ పండరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, కృష్ణ , రాజు తదితరులు లేబర్ ఆఫీస్ వద్దకు చేరుకొని బాధితులకు సంఘీభావం తెలిపారు. ప్రసవాలకు సంబంధించి స్కూలు బస్సులకు, కార్మికులు మృతి చెందిన కుటుంబాలకు, వివాహాలకు సంబంధించి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి తమకు ఇబ్బందులకు గురి చేస్తున్న కార్మిక శాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి అనేక చర్యలు తీసుకుంటున్న ఇలాంటి లంచగొండి అధికారుల వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు.

### పనులు జరిగేలా చూస్తాం.. గిరిరాజు, కార్మిక శాఖ అధికారి

ఈ విషయంపై కార్మిక శాఖ అధికారి గిరిరాజును ప్రశ్నించగా గతంలో ఉన్న అధికారుల వల్ల పనులు పెండింగ్లో ఉన్నాయి. తనకు అదనపు బాధ్యతలు ఉన్నందున ఒక వారం నారాయణఖేడ్ లో మరో వారం హైదరాబాదులో విధులు నిర్వహిస్తానని, దరఖాస్తు చేసుకున్న పక్షం రోజుల్లో సహాయం అందే విధంగా చూస్తానని అధికారి గిరిరాజు తెలిపారు.

# భూ భారతితోనే సమస్యలు పరిష్కారం

- జిల్లాలో రెవెన్యూ సదస్సులు 90శాతం పూర్తి
- 342 గ్రామాలలో గ్రామసభలు
- 28,118 దరఖాస్తులు స్వీకరణ
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**టేక్మాల్, జూన్ 19 (సిరి న్యూస్):** భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా జిల్లాలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులు 90% పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో ఎల్లంపల్లి గ్రామంలోప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి నిర్వహిస్తున్న నూతన భూభారతి రెవెన్యూ చట్టం 2025,రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 3 నుండి 20వ తారీకు వరకు చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులు సత్ఫలితాల దిశగా ముందుకు పోతున్నాయని రైతులు ఎవరు కూడా ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా చర్యలు తీసుకుంటూ మండల తాసిల్దార్ నేతృత్వంలో బృందాలు గ్రామ గ్రామానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతులు దగ్గర దరఖాస్తుల స్వీకరించి పరిష్కార దిశగా చర్యలు చేపడుతున్నారని భూభారతి రెవెన్యూ సదస్సుల్లో తీసుకున్న దరఖాస్తులు అతి త్వరలో పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.,రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే సంబంధిత వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా, భూభారతి చట్టంలోని నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డుల వివరాలతో సరిపోల్చుకుని, క్షేత్రస్థాయి విచారణను పకడ్బందీగా జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తులసి రామ్, ఆర్ఐ సాయి శ్రీకాంత్, ఎంపీఓ రియాజ్ దీన్, రెవెన్యూ సిబ్బంది మహేష్, భాస్కర్, ఎల్లంపల్లి పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తు పరిష్కరిస్తాం



- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య
- ధరణిలో వచ్చిన సమస్యలకు భూభారతిలో పరిష్కారం
- భూ భారతి రెవెన్యూ సదస్సుకు హాజరైన కలెక్టర్, ఎమ్మెల్యే.
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ
- చౌక ధరల దుకాణం, ఎరువుల దుకాణాలు తనిఖీ
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి
- సంజీవరెడ్డి నారాయణఖేడ్ ఎమ్మెల్యే

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 19 (సిరి న్యూస్):** రెవెన్యూ సర్వీసులు వచ్చిన ప్రతి దరఖాస్తు నిర్ణీత వ్యవధిలో పరిష్కరించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. గురువారం నిజాంపేట మండలం రామ్ రెడ్డి పేట గ్రామంలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సు కు నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి వలన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత ప్రభుత్వం, రైతులు సాగు చేస్తున్న అసైన్మెంట్ భూములను ఇతర భూములను నిషేధిత జాబితాలో పెట్టడం వల్ల రైతులు బ్యాంకు రుణాలు పొందలేక, ప్రభుత్వ సహాయం అందుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. అలాంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతన రెవెన్యూ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ చట్టం వల్లన రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని,గతంలో మాదిరి ఎక్కడో కూర్చుని రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఇక ఉండదన్నారు. ఎవరైనా వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే ముందుగా సర్వే జరిపి నిర్ణీత మ్యాప్ లో హద్దులు పేర్కొంటారని ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. గ్రామంలో ఉన్న అటవీ రెవెన్యూ వివాదంలో ఉన్న భూముల సమస్యలు పరిష్కరించాలని గ్రామంలో రోడ్డు సమస్యలను కూడా పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కృత నిశ్చయంతో ప్రభుత్వం భూభారత్ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని అన్నారు. భూ భారతి సదస్సులలో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత వ్యవధిలోపు పరిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రతి భూ సమస్యకు కలెక్టరేట్కు రావాల్సి వచ్చేదని, భూభారతి చట్టంతో 90శాతం ఆర్డీవో, తాసిల్దార్ స్థాయిలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. సమస్యలు ఉంటే క్షేత్రస్థాయి విచారణ జరిపి ఇరువర్గాలతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తు రెవెన్యూ సిబ్బంది ఆన్లైన్లో నమోదు చేస్తారని ఆన్లైన్లో నమోదు చేసిన దరఖాస్తులను నిర్ణయిత వ్యవధిలో ఆర్డీవోలు, తాసిల్దారులు వారి స్థాయిలోనే దరఖాస్తులను పరిష్కరించనున్నట్లు తెలిపారు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు. అటవీ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత గ్రామ ప్రజలదే అని కలెక్టర్ తెలిపారు. అటవీ భూములు బౌండరీ ఏర్పాటు చేసి కాపాడాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ ఫారెస్ట్ అధికారులతో సర్వే జరిపించి వివాదాల్లో ఉన్న భూముల సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తానని కలెక్టర్ ఈ సందర్భంగా రైతుల కు సూచించారు. నిజాంపేట మండలం నుండి రామ్ రెడ్డి పేట గ్రామంలో ఉన్న రేషన్ షాపును కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మూడు నెలలకు సరిపడా చేయాల్సిన రేషన్ బియ్యం నిల్వలను కలెక్టర్ పరిశీలించారు బియ్యం నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించి సరఫరా నిబంధనలు పాటిస్తున్నారా లేదా అని ప్రశ్నించారు. రేషన్ సరఫరాలో ఈపాస్ ఆధారిత విధానాన్ని పరిశీలించి,లబ్ధిదారుల వివరాలు యంత్రాల్లో సక్రమంగా నమోదవుతున్నాయా అనే అంశంపై అధికారులను ప్రశ్నించారు. సరఫరా ప్రక్రియ పారదర్శంగా జరగాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్, గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోసి భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఇందిరమ్మ నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు .ఆర్థిక ఇబ్బందులతో నిర్మాణం ప్రారంభానికి వెనుక ముందు అవుతున్న వారికి మహిళా సమైక్య ద్వారా వారి గ్రూపు నుండి లక్ష రూపాయల రుణం అందించడం జరుగుతుందన్నారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తయిన వారం రోజుల్లో మొదటి బిల్లు వస్తుందన్నారు లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం భూమి పూజ చేసిన తర్వాత లబ్ధిదారులతో ఇంటి నిర్మాణ ఖర్చులు ఇంటి నిర్మాణ సామాగ్రి గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇందిర మహిళ నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండలంలో 275 ఇందిరమ్మండ్లు మంజూరు కాగా 110 నిర్మాణం పనులు ప్రారంభమైనట్టు అధికారులు కలెక్టర్కు తెలిపారు. అనంతరం నిజాంపేట మండల కేంద్రంలోని దుర్గ భవాని పెటిలైజర్స్ షాపును ఆకస్మిక తనిఖీ చేశారు విత్తనాలు ఎరువులు సరఫరా నాణ్యత పై ప్రత్యేక దృష్టి సారించారు. రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఇన్పుట్లు అందుబాటులో ఉండేలా చూడాలని నిల్వలు తరచూ తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. రైతుల హక్కులు కాపాడడంలో ఎలాంటి రాజీ ఉండదని కలెక్టర్ స్పష్టం గా పేర్కొన్నారు. ఈ తనిఖీలలో స్టాప్ వివరాలు నిలువలను పరిశీలించారు. రైతులకు సరఫరా చేయబడి విత్తనాలు ఎరువులు పంపిణీ పూర్తి పారదర్శకంగా జరగాలని ప్రతి లావాదేవీ ఈపాస్ యంత్రాల ద్వారా నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు. నిజాంపేట మండల కార్యాలయ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ , నారాయణఖేడ్ స్థానిక శాసనసభ్యులు సంజీవరెడ్డి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ఆకుపచ్చ పర్యావరణం సాధన లక్ష్యంగా చేపడుతున్న హరితహార కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ కష్టపడి ఉండాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రజలు తమ స్థలాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించి కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి చలపతిరావు నారాయణఖేడ్ ఆర్ డి ఓ అశోక చక్రవర్తి నిజాంపేట తాసిల్దార్, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతితో.. రైతులకు మేలు



- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యే సంజీవ రెడ్డి

**నారాయణఖేడ్ జూన్ 19 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ నియోజకవర్గం,నిజాంపేట్ మండల పరిధిలోని రాంరెడ్డిపేట్ గ్రామంలో గురువారం రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,ప్రభుత్వం ఎంతో మంది రైతుల అభిప్రాయా లను పరిగణలోకి తీసుకొని ప్రజల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి భూములకు సంబంధించిన శాశ్వత పరిష్కారం చూపించాలన్న లక్ష్యంతో భూభారతి అవగాహన సదస్సు మరియు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం భూమి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రవీణ్య నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మాట్లాడుతూ..భూభారతి చట్టం రైతులకు ఎంతో మేలు చేకూరుస్తుందని, ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కానీ భూములను భూ భారతి తో పరిష్కారం మార్గం దొరికిందన్నారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణీ పోర్టల్ వల్ల నష్టపోయిన లక్షల మంది రైతుల విజ్ఞప్తుల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ధరణి పోర్టల్ ను తొలగించి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు. మార్పులు చేర్పులకు గతంలో అవకాశం లేదన్నారు. ప్రస్తుత చట్టంలో రెవెన్యూ అధికారులకు అన్ని అనుమతులు ఇవ్వడం వల్ల రైతులకు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. రాష్టంలో ప్రతి ఇల్లు లేని పేదకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు రెవెన్యూ అధికారులు, గ్రామ రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులుపాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల ఛేదనకు ప్రణాళిక మస్ట్




- ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ అమలు చేయాలి
- సైబర్ క్రైమ్ గురించి ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- విధి నిర్వాహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డ్ లు అందజేత
- మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా అధికారులకు పలు సూచనలు చేసిన
- జిల్లా ఎస్పీ.పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 19 (సిరి న్యూస్) :** మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా సంగారెడ్డి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో అధికారులతో నెల వారి నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, మిస్సింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా ఉండాలని, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమిత లిమిట్లో ఉండాలని అన్నారు. అత్యాచార, పొక్సో కేసులలో ధర్యాప్తును వేగవంత చేయాలని, నిర్ణిత గడువులో దోషులను న్యాయస్థానం ముందు ఉంచాలని అన్నారు. లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని యస్.హెచ్.ఓ లకు సూచించారు. నేరం జరిగిన వెంటనే నేరస్తాలనికి చేరుకొని, నేరస్థలంలో ఉన్న సాక్షాదారాలు చెరిగిపోకుండా ప్రొటెక్ట్ చేస్తూ నేరస్థల చిత్రపటాలు తీయించాలని, ఫింగర్ ప్రింట్, క్లూస్ టీం సహాయంతో ఆధారాలు సేకరించాలని అన్నారు. ఆస్తి సంభందిత నేరాలకు సంబంధించి పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, పాపిలోన్ డివైస్ ను వినియోగించి, ఛాయిస్ ప్రింట్ ద్వారా వీలైనంన్ని ఎక్కువ కేసులను ఛేదించాలని అన్నారు. గ్రేవ్, ఆస్థి సంభందిత నేరాలలో నేరస్తుల ఫింగర్, అరచేతి ముద్రలు తప్పని సరిగా చేకరించి, ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న వివిధ రకాల నేరాలను ఛేదించడంలో ఫింగర్ ప్రింట్, క్లూస్ టీం సిబ్బంది సేవలు అభినందనీయం అని అన్నారు. పోక్సో అత్యాచార కేసులలో జిల్లా భరోసా సేవలను వినియోగించుకొని, బాధితురాలికి మెడికో, లీగల్ సేవలను అందిస్తూ, వీలైనంత త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలని, దోషులను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టాలని అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్, ఆన్లైన్ మోసాలు, డ్రగ్ దుర్వినియోగం మరియు ట్రాఫిక్ రూల్స్ పై జిల్లా ప్రజలలో, విద్యాసంస్థలలో కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా అవగాహన కల్పిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని యస్.హెచ్.ఓ లకు సూచించారు. సిసి కెమెరాల ప్రాధాన్యతను వివరిస్తూ అన్నీకుల మతాలకు చెందిన పవిత్ర స్థలాలలో మరియు పరిశ్రమలలో తదితర ముఖ్యమైన ప్రాంతాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా వివిధ సంఘాల పెద్దలకు అవగాహన కల్పించాలని యస్.హెచ్.ఓ లకు సూచనలు చేశారు. అధికారులు సిబ్బంది పోలీసు స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని, ఇబ్బందులతో పోలీసు స్టేషన్ కు వచ్చిన వారిలో ధైర్యాన్ని నింపాలని అన్నారు.

## – ఉతమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి రివార్డ్ లు


జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న వివిధ రకాల నేరాలను ఛేదించడంలో ఫింగర్ ప్రింట్, క్లూస్ టీం సిబ్బంది సేవలు అభినందనీయం అని, వీరి సేవల ఆధారంగానే వివిధ రకాల ఆస్థి సంభందిత, మిస్సింగ్, మర్డర్ కేసులను ఛేదించగలిగామని అన్నారు. సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్ కు సంభందించి 100 డైల్ ద్వారా వచ్చిన సమాచారానికి త్వరితగతిన స్పందింహించిన, ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని కాపాడిన కానిస్టేబుల్ మహేందర్, మేషక్ లను ఎస్పీ గారు అభినందించి, రివార్డ్ లు ప్రకటించారు. సదాశివపేట పోలీసు స్టేషన్ కు సంభందించి రోడ్డు ఆక్సిడెంట్ కేసులో బ్ల్యూ కోల్ట్స్ సిబ్బంది దత్తు, రహీమ్ లు త్వరితగతిన స్పందించి, ప్రమాదానికి గురైన ఇద్దరు వ్యక్తులకు సి.పి.ఆర్ చేసి కాపాడటం జరిగిందని సిబ్బందిని అభినందించి, రివార్డ్ లు ప్రకటించారు. మునిపల్లి పోలీసు స్టేషన్ కు సంభందించి జహీరాబాద్ టౌన్ లో గత నెలలో జరిగిన మర్డర్ కేసులో నిందితుడు పారిపోయినట్లు సమాచారం రాగా మునిపల్లి పోలీసు స్టేషన్ లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న హోమ్ గార్డ్ సునీల్ నిందితున్ని పట్టుకొని విచారించి, జహీరాబాద్ పోలీసులకు సమాచారం అందించడం జరిగింది. రివార్డ్ లు అందుకున్న వారి వివరాలు నాగేశ్వర రావ్ ఇన్స్పెక్టర్, పింకి కుమారి, సబ్-ఇన్స్పెక్టర్, కానిస్టేబుల్ జయసింహ, ఫింగర్ ప్రింట్స్, హెడ్.కానిస్టేబుల్స్ చిట్టిబాబు, నరేష్ గౌడ్, క్లూస్ టీమ్స్. కానిస్టేబుల్స్ మహేందర్, మేషక్ సంగారెడ్డి రూరల్. పియస్, దత్తు, రహీమ్ సదాశివ పేట పియస్. సునీల్ హెచ్,జి మునిపల్లి పియస్. ఈ సమీక్షా సమావేశంలో సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, పటాన్ చెర్వు డియస్పి ప్రభాకర్, జహీరాబాద్ డియస్పి సైదా నాయక్, నారాయణ ఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ కిరణ్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ రవి, జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్ఇన్స్పెక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లు చరిత్రలో నిలిచిపోతాయి

- పేదోడి కల ఇందిరమ్మ ఇళ్లతో సాకారం
- అందరికీ ఆమోదయోగంగా ప్రజాపాలన
- రైతు భరోసాతో రైతుల కళ్లల్లో ఆనందం
- 6 గ్యారంటీలు అమలు చేసి తీరుతాం
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన
- హాజరైన ఆవుల రాజిరెడ్డి, ఆంజనేయులు గౌడ్, సుహాసిని రెడ్డి

**కౌడిపల్లి జూన్ 19 (సిరి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు చరిత్రలో నిలిచిపోతాయని ప్రతి పేదోడి కల ఇందిరమ్మ ఇళ్లతో సహకారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని నర్సాపూర్ నియోజకవర్గ తాలూకా ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని దేవులపల్లి, కన్నారం గ్రామాలలో లబ్దిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి తాలూకా ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సువాసిని రెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ పాలనలో పేదోడి ఇంటికల కలగానే మిగిలి పోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట కట్టుబడి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో సుపరిపాలన కొనసాగుతుందని అన్నారు. ఆధ్వర్యంలో అర్హులైన వారందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని తెలిపారు. అధికారులు సూచనలకు ఇల్లు నిర్మించుకోవాలని లబ్దిదారులకు సూచించారు. అంతకుముందు ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన పురస్కరించుకొని మండల కేంద్రమైన కౌడిపల్లి లోని సోషల్ వెల్ఫేర్ కళాశాల బాయ్స్ కాలేజీలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు, పట్లోరి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు రఘు, జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామాంజనేయులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# టోల్ ప్లాజా పేరుతో టోల్ ట్యాక్స్ బాదుడు



- గుమ్మడిదలలో దిగిపోయే ప్రయాణికునికి టోల్ టాక్స్
- ఇది పల్లె వెలుగు లాంటి ఎక్స్ ప్రెస్ బస్సు
- ఆర్డినరీ బస్సుకు ఎక్స్ ప్రెస్ బోర్డు, చార్జీలు
- ప్రయాణికులతో చెలగాట మాడుతున్న నర్సాపూర్ డిపో
- ప్రయాణికులు అంటే అంత చులకన?
- దయదీన స్థితిలో ప్రయాణికులు

**(గుమ్మడిదల, జూన్ 19 సిరి న్యూస్):** నర్సాపూర్ డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సును ఎక్స్ ప్రెస్ బోర్డు పెట్టి ప్రయాణికులతో చెలగాటమాడుతున్నారు. పల్లె వెలుగు బస్సు కు ముందు వెనక ఎక్స్ ప్రెస్ కలర్ వేసి ప్రయాణికులతో నర్సాపూర్ ఆర్టీసీ డిపో అధికారులు ఆటాడుకుంటున్నారు. పల్లె వెలుగు బస్సు కు ఎక్స్ ప్రెస్ బోర్డు పెట్టి నడిపిస్తూ ప్రయాణికుల వద్ద ఎక్స్ ప్రెస్ చార్జీలను ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ముందు కలర్ చూసి ఎక్స్ ప్రెస్ ఎక్కితే అందులో ఉండేటివి ఆర్డినరీ సీట్లు మాత్రమే చార్జీలు మాత్రం ఎక్స్ ప్రెస్ చార్జీలను వసూలు చేస్తున్నారు. ఇదేమిటి అని అడుగుతే కండక్టర్లు తాము ఏం చేస్తాం సార్ డిపో నుండి ఏది పంపిస్తే అది తీసుకొని రావాల్సిన పరిస్థితి మాది అంటున్నారు. బస్టాండ్ ల వద్ద ప్రయాణికులు సైతం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. బస్సులకు వారికి నచ్చిన రంగులు వేసుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నామన్న ఆలోచన లేకుండా పోతుందని ప్రయాణికులు వాపోతున్నారు. ఈ విషయంలో ఆర్టీసీ రీజినల్ మేనేజర్ తగు చర్యలు తీసుకొని ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని బస్సు ప్రయాణికులు కోరుతున్నారు.

### టోల్ గేట్ పేరుతో ఆర్టీసీ చార్జీల మోత

గుమ్మడిదల నుండి మెదక్ వరకు ఎక్స్ ప్రెస్ బస్సుకు 80 రూపాయలు వసూలు చేస్తుండగా అదే మెదక్ నుండి గుమ్మడిదల వరకు 90 రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇది ఏమిటి అని కండక్టర్ ప్రశ్నిస్తే టోల్ గేట్ ఉన్నందున పది రూపాయలు ఎక్కువగా వస్తుందని సమాధానం చెబుతున్నారు. బస్సు ఎక్కేది దిగేది ఒకటే స్టేజి అయినప్పటికీ టోల్ గేట్ పేరుతో ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల వద్ద పది రూపాయలను దండుకుంటున్నారు. గుమ్మడిదల స్టేజి దాటిన తర్వాత మాత్రమే టోల్ గేట్ వస్తుంది. టోల్ తో సంబంధంలేని గుమ్మడిదల స్టేజి పైన దిగిపోతున్న సమయానికి కూడా టోల్ చార్జీలు ఎందుకు కట్టాలని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై ఆర్టీసీ అధికారులను సంప్రదిస్తే మాకు ఎలాంటి సంబంధం లేదని రాష్ట్ర కార్యాలయం నుండి వచ్చిన ఆదేశాలను మేము పాటిస్తున్నామని దురుసుగా సమాధానం చెబుతున్నారు. ఈ విషయంలో ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకొని ఆర్టీసీ ప్రయాణికులపై మోపుతున్న 10 రూపాయల భారాన్ని తగ్గించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# రైతు భరోసా నిధులను విడుదల చేయండి

- మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్
- ప్రతి రైతుకు రైతు భరోసా అందించే వరకు అండగా ఉంటాం

**పటాన్ చెరు, జూన్ 19 (సిరి న్యూస్):** వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా నిధులు పటాన్ చెరువు నియోజకవర్గంలోని రైతులకు జమ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. తక్షణమే ఆ నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు పటాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూడు రోజుల క్రితం రాష్ట్రవ్యాప్తంగా రైతులందరికీ రైతు భరోసా నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ప్రకటించిన నేపథ్యంలో.. పటాన్ చెరువు నియోజకవర్గ పరిధి లోని 27,120 మంది రైతులకు నిధులు జమ కాలేదన్న విషయం తెలియడంతో..గురువారం ఉదయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ఫోన్ చేసి.. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేశారు. రైతు భరోసా నిధులు జమ కాకపోవడంతో వ్యవసాయ పనులు ప్రారంభించడం కష్టతరంగా మారిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాలు ఉండగా.. కేవలం గుమ్మడిదల మండల రైతులకు మాత్రమే నిధులు జమ అయ్యాయని తెలిపారు. మిగిలిన రామచంద్రపురం, అమీన్పూర్, పటాన్ చెరువు, జిన్నారం మండలాల పరిధి లోని 27,120 మంది రైతులు 43,302 ఎకరాల్లో వ్యవసాయం సాగు చేస్తున్నారని.. వీరందరికీ తొలి విడత రైతు భరోసా ద్వారా 12 కోట్ల 99 లక్షల రూపాయలు నిధులు విడుదల కావలసి ఉందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల అతి త్వరలో రైతులందరికీ రైతు భరోసా నిధులు అందజేస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. ఈ అంశంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా అందించే వరకు తాను అండగా ఉంటానని పటాన్ చెరువు రైతాంగానికి ఎమ్మెల్యే జిఎంఆర్ హామీ ఇచ్చారు.ఈ మేరకు ఒక లేఖ ను కూడా అయన ముఖ్య మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ల కు లేఖలు రాశారు.



# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- క్యాన్సర్ పేషెంట్ కి రూ. 10 లక్షల ఆర్ధిక సాయం చేసిన జగ్గారెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 19 (సిరి న్యూస్):** సంగారెడ్డి నియోజకవర్గం తాళ్లపల్లి గ్రామానికి చెందిన హరి కృష్ణ ప్రసాద్ గత కొంత కాలంగా క్యాన్సర్ తో బాధపడుతున్నారు. గురుకుల పాఠశాలలో 13 వేల రూపాయలు చిరుద్యోగి గా హరికృష్ణ ప్రసాద్ పనిచేస్తున్నారు. హరి కృష్ణ ప్రసాద్ కు భార్య శైలజ, ఎల్ కే జి, ఒకటో తరగతి చదువుతున్న పాప, బాబు ఉన్నారు. మూడు నెలల క్రితం హరి కృష్ణ ప్రసాద్ క్యాన్సర్ బారిన పడ్డారు. ఇప్పటికే వైద్యం కోసం లక్షల రూపాయల ఖర్చు చేసిన కుటుంబం, ఇకపై వైద్యానికి డబ్బులు లేకపోవడంతో హరి కృష్ణ ప్రసాద్ కుటుంబం సభ్యులు దిక్కుతోచని స్థితిలో ఉన్న సమయంలో జగ్గారెడ్డి తన అనుచరుల ద్వారా హరి కృష్ణ ప్రసాద్ పరిస్థితి నీ తెలుసుకుని, క్యాన్సర్ చికిత్స కు పూర్తి ఖర్చు భరించేందుకు జగ్గారెడ్డి ముందుకు వచ్చారు. బుధవారం రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా క్యాన్సర్ పేషంట్ హరి కృష్ణ ప్రసాద్ కు పది లక్షల ఆర్థిక సహాయం అందజేసారు. ఈ సందర్భంగా హరి కృష్ణ ప్రసాద్ కు, కుటుంబ సభ్యులకు తాను ఉన్నానంటూ ధైర్యం చెప్పిన జగ్గారెడ్డి ఓదార్చారు. ఇప్పటి వరకు చికిత్స కోసం అయిన ఖర్చులు సైతం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందేలా చేస్తానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. జగ్గారెడ్డి చేసిన సహాయం పట్ల హరికృష్ణ ప్రసాద్ కుటుంబ సభ్యులు జగ్గారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు.

# సన్న వడ్లకు బోనస్ ఎక్కడ?

సిద్ధిపేట జిల్లా,జూన్ 19 (సిరి న్యూస్) రైతులు అమ్మిన సన్న వడ్లకు అలాగే పొద్దుతిరుగుడు అమ్మి దాదాపు మూడు నెలలు గడిచినా డబ్బులు రాకపోవడంపై బిఆర్ఎస్ నంగునూరు మండల నాయకులు కంబాల ఎల్లారెడ్డి, సోమిరెడ్డి, ఆంజనేయులులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అవమానిస్తుందని విమర్శించారు. సన్న వడ్లకు, పొద్దు తిరుగుడుకు, తక్షణమే బోనస్ చెల్లించాలని, విత్తనాలు,ఎరువులు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు.



# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**చేగుంట, జూన్ 19 (సిరి న్యూస్) :** చేగుంట పట్టణ కేంద్రం లో గల గాంధీ చౌరస్తా దుబ్బాక అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఉస్సాముద్దీన్, ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం కాంగ్రెస్ నాయకులు కేక్ కట్, చేసి మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిద్దం శశికాంత్, మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ హాజరయ్యారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ, వడియారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు, బుక్స్ & పెన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల కోసం తమ జీవితాలను అంకితం చేసింది గాంధీ కుటుంబం అని కొనియాడారు. ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజల శ్రేయస్సు కోరుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర నిర్వహించిన నాయకుడు అని అన్నారు. రాహుల్ గాంధీ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఆశ భావం వ్యక్తం చేశారు. రాబోవు రోజుల్లో భారత దేశ ప్రధాని రాహుల్ గాంధీ అని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో యూవ నాయకులు సంధ్రుగు శ్రీకాంత్, అయిత పరంజ్యోతి,మండల యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, ఉపాధ్యక్షులు బోయిని శ్రీకాంత్, ముజామిల్, స్టాలిన్ నర్సులు, ఫకీర్ నాయక్, పుర్ర ఆగం,నదీమ్, నవీన్ నాయక్, జైల్ సింగ్ నాయక్, బాస రాజు , నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# యోగ మన సంస్కృతి సంపద




- అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలో ర్యాలీ
- డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్

**మెదక్ టౌన్ జూన్ 19 (సిరి న్యూస్) :** యోగ మన దేశ సంస్కృతి వారసత్వ సంపద కావున ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవన విధానంలో ఒక భాగం చేసుకోవాలని మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్ అన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ సేవా పథకం,నేషనల్ క్యాడెట్ క్రాప్స్ ,డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అంతర్జాతీయ యోగ అవగాహన ర్యాలీ నీ మెదక్ పట్టణంలోని కొత్త బస్ స్టేషన్ నుండి రాందాస్ చౌరస్తా వరకు నిర్వహించిన ఈ అవగాహన ర్యాలీలో యోగ యొక్క ప్రయోజనాలను తెలియజేస్తూ విద్యార్థులు నినాదించారు. ఎన్.సి సి. ఇన్చార్జి పి. సురేందర్ రావు ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీలత, వి.మురళి, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇంచార్జ్ పి. వెంకటేశ్వర్లు, నాగేంద్రరావు,వై.ప్రవీణ్ కుమార్,మల్లేశం, తిరుమల్ రెడ్డి , చంద్రశేఖర్, శ్రీనివాస్, సుధారాణి, టి ఎస్ కేసి అంజయ్య ఎన్.సి.సి క్యాడేట్స్, ఎన్ఎస్.ఎస్ వాలంటీర్స్, విద్యార్థులు స్థానికులు పాల్గొన్నారు.

# హరీష్ రావును కలిసిన బీఆర్ఎస్ నాయకులు



**కౌడిపల్లి జూన్ 19 (సిరి న్యూస్) :** మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో విషయం తెలుసుకున్న మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామ గౌడ్,.మండల నాయకులతో కలిసి గురువారం హైదరాబాదులోని మాజీ మంత్రి నివాసంలో నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత రెడ్డి సమక్షంలో మంత్రిని పరామర్శించారు. ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నరు. ఈ సందర్భంగా రామ గౌడ్ మాట్లాడుతూ ప్రజా నాయకుడు హరీష్ రావు త్వరగా ఆరోగ్యవంతులై ప్రజా క్షేత్రంలో ప్రజల సమస్యలపై పోరాడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కిషోర్ గౌడ్, అంజాగౌడ్ ,మొగుల గౌడ్, ప్రతాప్ గౌడ్ ఉన్నారు.

# కౌడిపల్లిలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- విద్యార్థులకు పండ్లు పంపిణీ
- కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు
- త్యాగమూర్తి, ప్రజల కష్టాలు తెలిసిన ప్రజానాయకుడు
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాసరావు



**కౌడిపల్లి జూన్ 19 (సిరి న్యూస్) :** త్యాగమూర్తి ప్రజల కష్టాలు తెలిసిన ప్రజా నాయకుడు భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లూరి శ్రీనివాసరావు కొనియాడారు గురువారం ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన కౌడిపల్లి లోని స్థానిక బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు అనంతరం కౌడిపల్లి లో గల సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ 2004 ,2009 ,ఎన్నికల్లో రెండు పర్యాయాలు ప్రధాని పదవిని త్యాగం చేసిన ఘనత రాహుల్ గాంధీకి దక్కుతుందన్నారు దేశవ్యాప్తంగా ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు స్వయంగా జోడో యాత్రను ప్రారంభించి ఎన్ని అవరోధాలు ఎదురైనా విజయవంతంగా యాత్రను పూర్తి చేసి ప్రజల కష్టాలను తెలుసుకుని ధైర్యం అనేది జెండాను గొప్ప నాయకుడు అని కొనిఆడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, దేవులపల్లి రాములు, సత్య గౌడ్, లక్ష్మణ్, శ్రీనివాస్ గౌడ్ కృష్ణ,చార్ల. శ్రీనివాస్ గౌడ్,భూమా గౌడ్, కిరణ్ గౌడ్, వివిధ గ్రామాల నుండి వచ్చిన నాయకులు యువ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**కొల్చారం జూన్ 19 (సిరి న్యూస్) :** కొల్చారం మండల పరిధిలోని పలు గ్రామాలలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు గురువారం నాడు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి నాయకులు రవీందర్ రెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు కొల్చారం మండలంలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ భావి ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మంచి పెట్టారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్ శ్రీనివాస్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి దేవన్న గారి శేఖర్ సావిత్రి రెడ్డి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఇంటింటా ప్రచారం చేయాలి

- **సిద్దిపేట జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్**



**మనోహరాబాద్, జూన్ 19 (సిరి న్యూస్):** దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ఇంటింటా ప్రచారం చేయాలని సిద్దిపేట జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పరిపాలన 11 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా గురువారం మనోహరాబాద్, తూప్రాన్ మండలాల నాయకుల, కార్యకర్తలతో వికసిత సంకల్ప సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో నే రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు. సిసి రోడ్లు, పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికల నిర్మాణాలు, ఉపాధి హామీ పథకం వంటి పనులు జరుగుతున్నాయన్నారు. నిరు పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల పార్టీ కోఆర్డినేటర్ నత్తి మల్లేష్ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు సంఖ్య యాదగిరి, జిల్లా మహిళా నాయకురాలు సీతామాలక్ష్మి, తాటి విట్టల్, కమ్మరి నరేందర్, పురం మహేష్ ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి లు కరాటే మల్లేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు సత్యనారాయణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులపై కుటుంబ సభ్యులు దాడి

**చేగుంట జూన్ 19 (సిరి న్యూస్):** చేగుంట మండల్ పరిధిలోని బోనాల కొండాపూర్ గ్రామంలో పోలీసులపై కుటుంబ సభ్యులు దాడి చేశారు, వివరాలకు వెళితే 18 నాడు రాత్రి బైంసా, టౌన్ పీఎస్ నందు ప్రొబిషనరీ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వహిస్తున్న, షేక్ జుబేర్. అతని సిబ్బంది ఒక కేసు లో కిడ్నాప్ అయిన మైనర్ అమ్మాయి ఆచూకీ తెలుసుకొనుటకు గాను ప్రైవేటు ఎర్టిగా వాహనం లో విచారణలో భాగంగా, మెదక్ మండల పరిధిలోని పాతూరు గ్రామానికి చెందిన అనుమానితుడుని విచారించగా, మైనర్ అమ్మాయి, చేగుంట మండలంలోని బోనాల కొండాపూర్, గ్రామానికి చెందిన బ్యాగరి సురేష్, దగ్గర ఉన్నదని చెప్పగా, వెంటనే అదే రోజు రాత్రి 11:50 గంటల సమయంమున బోనాల కొండాపూర్ గ్రామంలోని సురేష్ వాళ్ళ ఇంటికి వెళ్లి, మేము పోలీసు వాళ్ళమని ఐడి కార్డు చూపించి మైనర్ అమ్మాయి గురించి అడగగా, సురేశ్ , అతని తండ్రి చంద్ర, ఇద్దరూ కలిసి మా వద్ద ఎందుకు ఉంటది, ఒకవేళ ఉన్నా మీకెందుకు చెప్పాలి రా, అని బూతు మాటలు తిట్టుచుండగా, ఎస్ ఐ వారితో మైనర్ అమ్మాయి, మీరు ఆ అమ్మాయిని దాచిపెడితే, అనవసరంగా మీపైన కేసులు అవుతాయని చెప్పగా, బ్యాగరి చంద్రం , అతని కొడుకు సురేష్ , బ్యాగరి రతనవ్వ , బ్యాగరి వెంకట స్వామి, బ్యాగరి సంజీవ్, అందరూ కలిసి మా మీదనే కేసులు పెడతావారా, మీరు ఇక్కడికి నుండి వెళ్తే కదరా, మా మీద కేసులు పెట్టేది, మిమ్మల్ని చంపుతా అని, చంపాలనే ఉద్దేశంతో కర్రలు, రాళ్లతో, వారి పై మూకుమ్మడిగా, దాడి చేయగా ఎస్ ఐ కి, ఇద్దరు కానిస్టేబుల్ లకు ,రక్త గాయాలైనవి, విజయ్ కి కూడా కుడి చేతికి గాయాలు అయినవి. తదుపరి చేగుంట పోలీసులు రాగా వారిని కూడా బ్యాగరి సుప్రియ, బ్యాగరి మైసయ్య, బ్యాగరి రాజమల్లవ్వ, పోలీస్ కారును అడ్డుకొని వారిని పోనీయకుండా అడ్డుకున్నారు, శరత్ చంద్ర అనే కానిస్టేబుల్ కు తలపై గాయాలు ఎక్కువగా కావడం వల్ల అతడిని హైదరాబాద్ లోని కేర్, హాస్పిటల్, తరలించారు, ఇట్టి విషయములో బైంసా టౌన్ పీఎస్, ఎస్ ఐ షేక్ జుబేర్, పిర్యాదు చేయగా చేగుంట ఎస్ ఐ, జి చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు దర్యాప్తు ప్రారంభించారు, బ్యాగరి సురేష్, బ్యాగరి చంద్రం, బ్యాగరి రతనవ్వ బ్యాగరి సంజీవ్, లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని మిగితా నాలుగురు నెరస్థులు పరారీ లో ఉన్నట్లు తెలిపారు.




# లక్షల్లో జీతం.. లక్ష్యం వ్యర్థం

- **సొంత పనులకు ప్రాధాన్యం**
- **పార్ట్ టైంగా ప్రభుత్వ ఉద్యోగాలు**
- **పార్ట్ టైం పనులపై ఉన్న ప్రేమ ప్రభుత్వ ఉద్యోగంపై లేదు**
- **విద్యలో వెనుకబడుతున్న విద్యార్థులు**
- **వనమాల (ఈశ్వరి అనిల్ కుమార్)**

**కొల్చారం, జూన్ 19 (సిరి న్యూస్) :** లక్షలు జీతాలు తీసుకుంటున్న ఉపాధ్యాయులు బోధన విధానంలో చాలా మార్పులు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం ఆయా పాఠశాలలకు మౌలిక వసతులతో పాటు మధ్యాహ్నం మెరుగైన భోజనం అందిస్తున్నారు. తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చదివిస్తూ తాను మాత్రం ప్రభుత్వ వేతనం లక్షల్లో తీసుకుంటున్నారు. దీనికి తోడు కొందరు ఉపాధ్యాయులు రియల్ ఎస్టేట్ ప్రవేట్ చిట్టిలు నిర్వహిస్తూ సమయపాలన పాటించకుండా యదేచ్ఛగా దుమ్మాలు కొడుతూ ప్రభుత్వ పాఠశాల అంటే టైం పాస్ గా తూతుమత్రంగా విధులు నిర్వహిస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లో బోధించి విధానంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బోధిస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కొల్చారం మండల వ్యాప్తంగా 43 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా విద్యా బోధన నిమిత్తం ఎస్ జి టి టీచర్లు 91 స్కూల్ అసిస్టెంట్లు 105 గజిటెడ్ హెడ్మాస్టర్లు9 కొల్చారం మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 1789 విద్యార్థినీలు, విద్యార్థులు 1585 విద్యార్థులు మొత్తం కలిసి 3374 ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలలతో మాత్రం ఏ మాత్రం పోటీ పడలేకపోతున్నారు. ప్రభుత్వ టీచర్లు హెచ్ ఆర్ ఏ తీసుకుంటూ స్థానికంగా ఉండకుండా కొందరు టీచర్లు పట్టణాల నుండి రాకపోకలు కొనసాగిస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

# మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలి

- **బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్**



**నర్సాపూర్ మే 19 (సిరి న్యూస్) :** డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జన్మదినం, రాజ్యాంగ హత్య దివాస్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జూన్ 23 నుంచి జులై 6 తేదీ వరకు మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించాలని కావున బిజెపి పార్టీ ఆదేశాల మేరకు మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణ అటవీక్షేత్రా అధికారి కార్యాలయంలో (రేంజ్ ఆఫీసర్) ఫారెస్ట్ ఆఫీసర్ వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్ పెద్ద రమేష్ గౌడ్ ,నారాయణ రెడ్డి ,జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు గుండం శంకర్ ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ జిల్లా కార్యవర్గ సభ్యులు బాదె బాలరాజు నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు నీరుడి చంద్రయ్య నర్సాపూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు నీలి నాగేష్ ,నర్సాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు సంఘసాని రాజు రామ్ రెడ్డి బీజేవైఎం నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు కృష్ణ శక్తి కేంద్ర ఇన్చార్జ్ మహేందర్ బూత్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ క్రాంతి ఈశ్వర్ చరణ్ బిజెపి నాయకులు నగేష్ గౌడ్ శేఖర్ , బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురుపీఠంలో ప్రత్యేక పూజలు

- **గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్**



**శివంపేట జూన్ 19 (సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలోని గురు పీఠంలో శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం మరియు శ్రీ శషిరిడి సాయిబాబా దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమానికి అశేషమైన భక్తులు విచ్చేసి గురుదేవులు ఆశీస్సులు పొందారు ఈ సందర్భంగా, కొడకంచి సుదర్శన్ గౌడ్, శ్రీమతి ఝాన్సీ దంపతులు, శ్రీ గురుపిఠంలో జరిగే ప్రతి గురువారం అన్నప్రసాదంనకు సరిపోయే బియ్యాన్ని శాశ్వతంగా వారి అమ్మానాన్నల పేరు మీద ఇవ్వనున్నట్లుగా ప్రకటించారు, ఈరోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గూడూరు గ్రామానికి చెందిన శెట్టిపల్లి బిక్షపతి వచ్చే పౌర్ణమి రోజు బిక్షపతి భూ లక్ష్మమ్మ దంపతులు వారి కుమారులు శెట్టిపల్లి అంజయ్య గౌడ్ శ్రీనివాస్ గౌడ్ వారి దంపతులు అన్న ప్రసాద్ చేయడానికి నిర్ణయించారు అదేవిధంగా శ్రీ శెట్టిపల్లి బిక్షపతి శ్రీమతి భూ లక్ష్మమ్మ దంపతులు వారి కుమారులు శెట్టిపల్లి అంజయ్య గౌడ్ మరియు శ్రీనివాస్ గౌడ్ లో శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో భక్తులు విరాళాలు సమర్పించే ఒక్కొక్కటి 9500 విలువగల హుండీలను బహుకరించారు. శ్రీ కొడకన్ని సుదర్శన్ గౌడ్ దంపతులకు, శెట్టిపల్లి బిక్షపతి గౌడ్ మరియు భూ లక్ష్మమ్మ దంపతులు వారి కుమారులు అంజయ్య గౌడ్ శ్రీనివాస్ గౌడ్ దంపతులకు శ్రీ దత్తాత్రేయ మహాస్వామి గురుపరంపరుల మరియు శ్రీ పిరిడి సాయిబాబా యొక్క ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని వారికి ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు లభించాలని . ఆ గురుదేవులను శ్రీ గురు పీఠం చాచబుల్ ట్రస్ట్ గౌరవ సభ్యులు అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన



- శంకుస్థాపనలో పాల్గొన్న నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజిరెడ్డి

**నర్సాపూర్, మే 19 (సిరి న్యూస్) :** నర్సాపూర్ పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన గురువారం నిర్వహించారు. నర్సాపూర్ మున్సిపాలిటీలో ని 5,6,7 వార్డులలో లబ్దిదారులకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజలో పాల్గొన్న నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రెడ్డి ఆయన మాట్లాడుతూ.. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నే పేదలకు ఇండ్లు నిర్మాణాలు జరిగాయని రాష్ట్రంలో చాలా చోట్ల ఇందిర్మ కాలనీలు ఉంటాయని గుర్తు చేశారు.నర్సాపూర్ నియోజకవర్గంలో మొత్తం 3500 ఇండ్లు ప్రతి ఒక్క ఇల్లు నిరుపేదలకు అర్హులైన లబ్ధిదారులకు కేటాయించామని తెలిపారు. ఇల్లు అనేది ఒక వ్యక్తికి ఆశ్రయం మాత్రమే కాదు అది గౌరవం, భద్రత, స్వాతంత్ర్యం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పానికి అనుగుణంగా ప్రతి పేద కుటుంబానికి ఇంటి కలను సాకారం చేయడమే మా ధ్యేయం అని తెలిపారు.మొత్తం మూడు వార్డులలో ప్రారంభించిన ఇండ్ల నిర్మాణ పనులు వందలాది కుటుంబాలకు ఆశ కలిగించాయని తెలిపారు. అనంతరం లబిదారులు ఆనందంతో రాజిరెడ్డి ని సన్మానించారు. మరియు కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షులు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు.. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



**చేగుంట జూన్ 19 (సిరి న్యూస్)** చేగుంట మండల్ రుక్మాపూర్ గ్రామానికి చెందిన నాగారపు శ్రీకాంత్( 26 ) తన అవసరం నిమిత్తము అప్పులు చేయగా అట్టి అప్పులు ఎలా తీర్చాలో అని రోజు మదనపడుతూ ఉండేవాడు, ఈరోజు ఉదయము తన వ్యవసాయ పొలం వద్ద కు వెళ్ళి మోటార్ కేబుల్ వైరుతో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇట్టి విషయములో మృతుని తల్లి నాగారపు శివమ్మ ఫిర్యాదు మేరకుచేగుంట ఎస్ ఐ చైతన్యకుమార్ రెడ్డి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

### కేసీఆర్ పాలనలో నాట్లప్పుడు !

# కాంగ్రెస్ పాలనలో ఓట్లప్పుడు రైతుభరోసా

### మెదక్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్



**శివంపేట్ జూన్ 19 (సిరి న్యూస్) :** శివంపేటమండల కేంద్రంలో మెదక్ జిల్లా మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సమస్యలు ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మభ్యపెట్టి రైతులకు అరకోర రైతు భరోసా వేయడం జరుగుతుంది అని ప్రోటోకాల్ లేకుండానే ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు ముగ్గులు కాంగ్రెస్ కార్యకర్తలు మాత్రమే పాల్గొని రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నారు అని అలాగే ఇందిరమ్మ ఇల్లు 60 గజాలకు మించకుండా తగ్గకుండా , గోడల పైనే స్లాప్ వేయాలని నియమ నిబంధనలు పెట్టి పేద ప్రజలకు ఇబ్బందులు కలగజేస్తున్నారు. ఎలక్షన్ సమయంలో 420 హామీలు ఆరు గ్యారెంటీలు చెప్పడం జరిగింది, కానీ ఏ ఒక్క పథకాలు హామీలు గ్యారెంటీ ఇవ్వడం లేదు. వృద్ధులకు 4000 వికలాంగులకు 6000 ప్రతి మహిళకు మహాలక్ష్మి పథకం 2500 , యువ మహిళకు స్కూటీలు ఇస్తానని చెప్పి మోసం చేశారు అనిఈ పథకాలు తుంగల తోకడం ఈ పథకాల గురించి మాట్లాడకపోవడం చాలా బాధాకరంగా ఉంది అని అన్నారు. విద్యార్థులకు గురుకులాల్లో స్కూళ్లలో ప్రారంభమై వారం రోజులైనా ఇప్పటివరకు సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు కారంతో తింటున్న పరిస్థితి వచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలు గ్యారంటీలను గుర్తుపెట్టుకుని స్థానిక ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య



- బడిబాట అనంతరం ప్రైవేట్ పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేరుతున్న విద్యార్థిని విద్యార్థులు
- ఆర్టీసీ అధికారులు స్పందించి విద్యార్థుల కోసం బస్సులు నడపాలి
- మండల నోడల్ అధికారి సీతారాం

**వెల్దుర్తి జూన్ 19 (సిరి న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ప్రభుత్వం అందిస్తుందని వెల్దుర్తి మండలం నోడల్ అధికారి సీతారాం తెలిపారు. బడిబాట కార్యక్రమం అనంతరం మండలంలోని అన్ని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో తూప్రాన్, మెదక్, నర్సాపూర్, నుండి ప్రైవేట్ పాఠశాల లో చదువుతున్న ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు, చాలావరకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలో చేరడం అభినందనీయమని నోడల్ అధికారి సీతారాం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పం తో పాఠశాలకు ప్రభుత్వం గుణాత్మక విద్య అందిస్తుందని దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు తో పాటు పాఠ్యపుస్తకాలు, దుస్తులు, నోట్ బుక్ లు ఇవ్వడం జరుగుతుందని, తల్లిదండ్రులకు విద్యా బారం కాకుండా నాణ్యమైన విద్యతోపాటు. ప్రభుత్వం పాఠశాలలో మెరుగైన వసతులు కల్పిస్తుందని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చదవాలని సూచించారు. అలాగే తను మాట్లాడుతూ దామరంచ ధర్మారం గ్రామాల నుండి సుమారు 150 మంది విద్యార్థిని విద్యార్థులు కుక్కనూరు,జిల్లా పరిషత్ హైస్కూల్ కు రావడం జరుగుతుందని వారికి ఉదయం మరియు సాయంత్రం బస్ సౌకర్యం లేదని రావడానికి వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని ఆర్టీసీ అధికారులు ఈ విషయాన్ని మానవతా దృక్పథంతో చూసి ఉదయం, సాయంత్రం ఒక బస్సును మంజూరు చేయించాలని సిరి పత్రిక ద్వారా కోరడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, దుస్తులు, నోట్ బుక్ లు, పూర్తిస్థాయిలో రెండు రోజులు పంపిణీ చేస్తామని మండల నోటారధికారి సీతారాం తెలిపారు.

# సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి

- సీఐ జాన్ రెడ్డి

**నర్సాపూర్ మే 19 (సిరి న్యూస్) :** సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన కొద్ది ఏదో ఒకచోట సైబర్ కేసులకు పెరుగుతున్నాయి సైబర్ నేరాల విషయాలు పత్రికల ,సామాజిక మాధ్యమాలు ద్వారా చూసిన ఏదో ఒకచోట సైబర్ నేరగాళ్ల వలలో ప్రజలు పడుతున్నారు. నేటి ప్రపంచం లో చరవాణి చేతిలో లేకుండా ఉండలేని పరిస్థితి దానిని ఆసరాగా చేసుకొని సైబర్ నేరగాళ్ల ఫోన్లు చేసి చరవాణి లో లింకులు పంపించి ప్రజలను మభ్యపెట్టి ఓ టీ పీ వచ్చిందని అకౌంట్లో ఉన్న డబ్బులు కాజేస్తున్నారు .ప్రభుత్వాలు పోలీసులు ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన అయినా సైబర్ నేరాలు జరుగుతూనే ఉన్నాయి ఏ విధంగా సైబర్ నేరాలు జరుగుతున్నాయో ఆ విషయాలను మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భాగంగా నర్సాపూర్ సి ఐ జాన్ రెడ్డి ఎస్సై లింగం తన సిబ్బందితో కలిసి ప్రభుత్వ కార్యాలయాలు ,బస్టాండ్ హాస్పిటల్ , రద్దీ ప్రదేశాలలో పోలీసులు వాల్ పోస్టర్ల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు..

# పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు



- బీహెచ్ఈఎల్ డిపో మేనేజర్ సుధా

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 19 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రంగారెడ్డి ప్రాంతం, బి.హెచ్.ఈ.ఎల్ డిపో, పుణ్య క్షేత్ర దర్శనం సూపర్ లగ్జరీ బస్సు, విశ్రాంతితో కూడిన లగ్జరీ ప్రయాణ వివరాలు 1. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవాలయం, 2. పాలంపేట ములుగుజిల్లా రామప్ప దేవాలయం, 3. వరంగల్ భద్రకాళి దేవాలయం, 4. హనుమకొండ వెయ్యి స్థంబాల దేవాలయం, 5. యాదగిరి గుట్ట నరసింహ స్వామి దేవాలయం, 6. భువనగిరి స్వర్ణగిరి, చార్జి : 1200, సిటింగ్ కెపాసిటి : 36 గమనిక : 30 మంది కంటె ఎక్కువ భక్తులు కోరినచో ఏ రోజునైనా బస్సు నడుపబడును. బయలుదేరు సమయం: ప్రతి శనివారం రాత్రి 10 గం.లకు, చేరుకొను సమయం : మరుసటి రోజు రాత్రి 10 గం॥లకు బి.హెచ్.ఈ.ఎల్. డిపో నుండి బయలుదేరు సమయం రాత్రి.10 గం.లకు, కాళేశ్వరం చేరు సమయం ఉదయం. 5.00 గం.లకు 5.00 గం.ల నుండి 7.00గం.ల వరకు (దర్శన కార్యక్రమం) 7.00 గం.ల నుండి 8.30 గం.లక నుండి (అల్పాహార సమయం), కాశేశ్వర దేవాలయం నుండి బయలుదేరు సమయం (ఉదయం 8.00 గం.లకు), రామప్ప దేవాలయం చేరుకొనే సమయం (ఉదయం 9.30 గం.లకు) దర్శన కార్యక్రమం (9.30 నుండి 10.30 వరకు), వరంగల్ చేరుకునే సమయం (12.00 గం॥లకు), 12.00 గం. ల నుండి 3.00 గం.ల వరకు (భద్రకాళి అమ్మవారి దర్శనం మరియు వేయి స్థంబాల గుడి మరియు మధ్యాహ్న భోజనము), యాదగిరి గుట్టకు బయలుదేరు సమయం మ.3.00 గం.లకు చేరుకొనే సమయం సా. 5.00గం.లకు దర్శన కార్యక్రమం సా.5.00 గం.ల నుండి 6.30గం.ల వరకు, 7.00గం.ల నుండి 8.30గం.లకు స్వర్ణగిరి దర్శనం, 8.30 గం.ల నుండి 10.00గం.ల వరకు బి.హెచ్.ఈ.ఎల్ డిపో కి చేరుకొనును.

మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన సెల్ ఫోన్ నెంబర్లు : 9391072283, 9063401072 సంప్రదించాలని, బి.హెచ్.ఈ.ఎల్ డిపో మేనేజర్ సుధా ఒక ప్రకటనలో తెలియజేశారు.

# అంగట్లో అంగన్‌వాడీ మేళ

- ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్‌వాడీలు
- బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం
- సీడీపీవో హేమ భార్గవి

**కొడిపల్లి జూన్ 19 (సిరి న్యూస్):** ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారంతో పాటు ఆటపాటలతో నాణ్యమైన విద్య బోధన చేస్తున్నామని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ నర్సాపూర్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఈమ భార్గవి సూచించారు గురువారం కొడిపల్లి మండలం కేంద్రంలో మార్కెట్లో (అంగట్లో )అంగన్వాడి మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సిడిపిఓ హేమ భార్గవి ...మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఆటపాట వస్తువులు ఉన్నాయని నాణ్యమైన విద్య బోధన జరుగుతుందని తెలిపారు .అనంతరం మహిళా సాధికారిక కోఆర్డినేటర్ సంతోష మాట్లాడుతూ బాల్య వివాహాలు చేస్తే నేరమని దానివల్ల నష్టాలు , హెల్ప్ లైన్ నంబర్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల సుపర్వైజర్లు, లక్ష్మీసంతోష, అంగన్వాడి టీచర్లు, ఫారీదా, రాజేశ్వరి, సుమిత్రా, కమల, రజియా, ద్రవతి, కౌసల్యా, పద్మా, కవిత, సునీత, పద్మా, రాణి, సునీత, మహిళా సాధికారిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చెరుకు రైతులను ఆదుకోవాలి



- టీఎస్ఎస్ సీసీడీసీ (ఎస్సీ కార్పొరేషన్) మాజీ చేర్మెన్ వై. నరోత్తం

**జహీరాబాద్, జూన్ 19 (సిరిన్యూస్) :** జహీరాబాద్ నియోజకవర్గంలో సుమారు 25000ల ఎకరాల్లో రైతులు చెరుకును పండిస్తారు సుమారు 12 లక్షల మెట్రిక్ టన్నుల చెరుకు ఉత్పత్తి అవుతుంది.నియోజక వర్గ చెరుకు రైతులు గత కొన్ని సంవత్సరాల నుండి సరైన కర్మాగారం లేకుండా,సరైన ధర లేకుండా ఇబ్బందులకు గురి అవుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చే ముందు కొత్తూర్ బి. చెరుకు కర్మాగారాన్ని ఎట్టి పరిస్థితుల్లో నడిపిస్తాం అని వాగ్దానాలు ఇచ్చారు కానీ 18 నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు దాని ఊసే లేదు. రాయికోడ్ మండలం మాటూర్ దగ్గర కొత్తగా చక్కెర కర్మాగారం ప్రారంభించారు అయినా ఆ కర్మాగారం కూడా గత సంవత్సరం అంతంత మాత్రమే నడిచింది రైతులు ఇబ్బందులకు గురి అయినారు దాని సామర్థ్యం 3 లక్షల 25000 ల మెట్రిక్ టన్నులు దాని పరిధిలో 6 మండలాలను మాత్రమే అగ్రిమెంట్ చేసుకున్నారని తెలిసింది అందులో జహీరాబాద్, మొగుడంపల్లి మండలాలు లేవు అందులో అత్యధిక చెరుకు పండించేది జహీరాబాద్,మొగుడంపల్లి మండలాలే చెరుకు రైతులను ఇబ్బంది పెట్టకుండా కొత్తూర్.బి చెరుకు కర్మాగారాన్ని ప్రారంభించాలి/మాటూర్ చెరుకు కర్మాగారం పరిధిలోకి ఈ రెండు మండలాలను చేర్చాలి,చెరుకు పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని డిమాండ్,ఈ కార్యక్రమంలో నాయకులు శికారి గోపాల్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# యువత స్వశక్తితో ఎదగాలి

- నూతన ఎంఎం పాటిల్స్ కార్స్ షాప్ ను ప్రారంభించిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి.

**సదాశివపేట. జూన్ 19 ((సిరి న్యూస్) :** ప్రస్తుత తరుణంలో యువత స్వయం ఉపాధి కల్పించుకోవడం సంతోషకరమని టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. గురువారం నాడు సదాశివపేట పట్టణ పరిధిలోని మండల రెవెన్యూ ఆఫీస్ పక్కన ఏం ఏం పాట్రిల్స్ కార్స్ షాపు ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యువతరం స్వశక్తితో ముందుకు పోవాలన్నారు. షాపులో వచ్చే కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు. ఇలాంటి షాపు ప్రారంభించిన ఎండి మదాసిర్ పటేల్. ఎండి మీర్జా పటేల్ను అభినందించారు. సిడిసి చైర్మన్ గడిల రాంరెడ్డి. మార్కెట్కమిటీ చైర్మన్ సదాకుల కుమార్. బ్లాక్ కాంగ్రెస్ పెద్దలు మగ్గం పటేల్. పట్టణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ములిపల్లి సత్యనారాయణ. చాట్ల సిద్దన్న. ప్రభు యాదవ్. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడు విశ్వనాథం. కోడూరు శరత్చంద్ర. గుండు రవికుమార్. ఎండి లతీఫ్. కలీం పటేల్. పాషా పటేల్. షకీల్ పటేల్. ఇసుప్పుద్దిన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# తారా కళాశాలలో ఒకరోజు జాతీయ సెమినార్



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 19 (సిరి న్యూస్):** తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో బయోటెక్నాలజీ, కామర్స్ విభాగాల ఆధ్వర్యంలో మేదో సంపత్తి హక్కులు అనే అంశముపై ఒకరోజు జాతీయ సెమినార్ను నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు.తారా కళాశాలలో మేధో సంపత్తి హక్కులు అనే అంశముపై ఒకరోజు జాతీయ సెమినార్ను నిర్వహించడం జరిగిందని, ఈ సెమినారులో రాష్ట్రములోని వివిధ విశ్వవిద్యాలయాల పరిశోధకులు, అధ్యాపకులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన పరిశోధకులు పాల్గొన్నారు అని కళాశాల ప్రిన్సిపల్ తెలిపినారు . ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు మరియు రిసోర్స్ పర్సన్స్ చే సువ్వ నీరును ఆవిష్కరించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో జాతీయ సెమినార్ కన్వీనర్ డాక్టర్ వై వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ రత్న ప్రభాకర్ రావు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ లు ,అధ్యాపక బృందము డాక్టర్ బి.సుచిత్ర సింగ్, డాక్టర్ కే సరోజినీ చక్రవర్తి ,కామర్స్ విభాగ అధిపతి జ్యోతి, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి కామరాజ్, కళాశాల అధ్యాపక బృందము, అధ్యాపకేతర బృందము తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులను విడుదల చేయండి



- మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేసిన కాటా శ్రీనివాస్ గౌడ్
- ప్రతి రైతుకు రైతు భరోసా అందించే వరకు అండగా ఉంటాం

**అమీన్ పూర్ జూన్ 19 (సిరిన్యూస్):** వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా నిధులు పటాన్చెరు నియోజకవర్గంలోని రైతులకు జమ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. తక్షణమే నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని పటాన్చెరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ కలిసి వినతి పత్రం అందచేశారు.. మూడు రోజుల క్రితం రాష్ట్రవ్యాప్తంగా రైతులందరికీ రైతు భరోసా నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ప్రకటించిన నేపథ్యంలో.. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని 27,120 మంది రైతులకు నిధులు జమ కాలేదన్న విషయం తెలియడంతో.. గురువారం ఉదయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేశారు.. రైతు భరోసా నిధులు జమ కాకపోవడంతో వ్యవసాయ పనులు ప్రారంభించడం కష్టతరంగా మారిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాలు ఉండగా.. కేవలం గుమ్మడిదల మండల రైతులకు మాత్రమే నిధులు జమ అయ్యాయని తెలిపారు. మిగిలిన రామచంద్రపురం, అమీన్పూర్, పటాన్చెరు, జిన్నారం మండలాల పరిధిలోని 27,120 మంది రైతులు 43,302 ఎకరాల్లో వ్యవసాయం సాగు చేస్తున్నారని.. వీరందరికీ తొలి విడత రైతు భరోసా ద్వారా 12 కోట్ల 99 లక్షల రూపాయలు నిధులు విడుదల కావలసి ఉందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల.. అతి త్వరలో రైతులందరికీ రైతు భరోసా నిధులు అందజేస్తామని హామీ ఇచ్చారని కాటా శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.. ఈ అంశంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా అందించే వరకు తాను అండగా ఉంటానని పటాన్ చెరు రైతాంగానికి కాట శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు...

# ఎమ్మెల్యే నివాసంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**నారాయణఖేడ్ జూన్ 19 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశం కోసం బడుగు బలహీన వర్గాల కోసం కన్యాకుమారి నుండి కశ్మీర్ వరకు పాదయాత్ర చేసి ప్రజల కష్టాసుఖాలు తెలుసుకున్న నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు.గతంలో దేశం కోసం వారి కుటుంబ సభ్యులు ఇందిర గాంధీ..వారి తండ్రి రాజీవ్ గాంధీ దేశం కోసం వారి ప్రాణాలను కూడా పోగొట్టుకున్నారని గతం లో వారి తల్లి అయిన సోనియా గాంధీ దేశ ప్రధానిగా అయ్యే అవకాశం ఉన్న ఆ అవకాశాన్ని మన్మోహన్ సింగ్ కి ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాయితీపై స్ప్రింక్లర్ యూనిట్ల పంపిణీ



**నారాయణఖేడ్ జూన్ 19 (సిరి న్యూస్)** :నారాయణఖేడ్ రైతు వేదికలో తెలంగాణ సూక్ష్మ నీటి సేద్యం పథకం ద్వారా 75% రాయితీపై స్ప్రింక్లర్ యూనిట్ల పంపిణీ కార్యక్రమం నారాయణఖేడ్ ఎమ్మెల్యే డా,పి సంజీవరెడ్డి, చేతుల మీదుగా జరిగింది. ఇట్టి కార్యక్రమానికి నారాయణఖేడ్ డివిజన్లోని రైతులు పాల్గొన్నారు. మొత్తం 62 స్ప్రింక్లర్ యూనిట్లను ఎమ్మెల్యే చేతుల మీదగా పంపకం చేశారు. ఉద్యాన శాఖ ద్వారా అభివృద్ధిలో ఉన్న పలు పథకాల వివరాలను జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి పి సోమేశ్వరరావు రైతులకు తెలియజేశారు. ఉద్యాన పంటలు సాగు చేస్తూ రైతులు చాలా లాభాన్ని పొందుతున్నారని వారు తెలియజేశారు. పంట మార్పిడిలో భాగంగా ఆయిల్ పామ్ పంటను సాగు చేసుకోవాలని మరియు ఈ పంటను దళారీ వ్యవస్థ లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరకే కొనుగోలు చేస్తారని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి పి సోమేశ్వరరావు, మండల ఉద్యాన అధికారులు పండరి,మౌనిక రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శంకర్, జైన్ మైక్రో ఇరిగేషన్ జోనల్ మేనేజర్ దివాకర్ రెడ్డి ఈపీసీ మహేంద్ర డిస్టిక్ కోఆర్డినేటర్ జైపాల్ రెడ్డి, జైన్ ప్రతినిధులు విజయ్ కుమార్, సంజీవ రావు , విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన బీఆర్ఎస్ యువ నాయకులు

**సదాశివపేట, జూన్ 19 (సిరి న్యూస్)** :సదాశివపేట మండలంలోని నాగ్సాన్ పల్లి గ్రామానికి చెందిన సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ప్రావిణ్య ను బిఆర్ఎస్ యువ నాయకులు గణేష్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చంతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, మహేష్, ప్రవీణ్



# మంత్రి ఆదేశంతో కెరూర్ గ్రామంలో బోరు ఏర్పాటు

- ఏర్పాటు చేయించిన సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పెద్దపట్ల వినయ్ గౌడ్


**వట్ పల్లి, జూన్ 19 (సిరి న్యూస్) :**<ఆందోల్ నియోజకవర్గం వట్ పల్లి మండల్ కేర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశానుసారంతో గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా ఉండాలని ఉద్దేశంతో సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పెద్దపట్ల వినయ్ గౌడ్, బోరు వేయించాడు. గ్రామంలో ఏ సమస్య ఉన్న మంత్రిగారి దృష్టికి తీసుకుపోయి ఏరు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేస్తానని పెద్ద పట్ల వినయ్ గౌడ్ గ్రామ ప్రజలకు హామీ ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు చిన్న పట్ల కృష్ణ గౌడ్, ఉపాధ్యక్షులు ఏఎంసి డైరెక్టర్ చిన్నెల్లి పాపయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్రావు పేట జానయ్య, పిఎ సిఎస్ నాయకుల నవీన్, వీరన్న పాటిల్, కాదులూరి యాదయ్య,, సొంగ యాదయ్య, రాజు, మల్లేశం, చెన్నాగౌడ్, నీరుడు వీరన్న, ఆంజనేయులు, సురేష్, శేఖర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతితో రైతుల సమస్యలు పరిష్కారం

- టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**సదాశివపేట.జూన్ 19 (సిరి న్యూస్)** భూభారతి చట్టం అమల్లో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలని టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి రైతులకు సూచించారు. సదాశివపేట మండలంలోని నిజాంపుర్ గ్రామంలో గురువారం నాడు నిర్వహించిన రెవెన్యూ సదస్సులో భాగంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ రైతులు భూములకు సంబంధించిన సమస్యలు రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు. భూ సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకొని పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. రైతుల నుంచి రెవెన్యూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. భూభారతిలో రైతులకు సంబంధించిన ఎలాంటి సమస్యలైన తొలగిపోయేలా తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గడీల రాంరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చాట్ల సిద్ధన్న, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




**పటాన్ చెరు, జూన్ 19 (సిరి న్యూస్) :** భారత పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడు భావి ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా పటాన్ చెరువు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బాలింతలకు పండ్ల పంపిణీ చేశారు. రాహుల్ గాంధీ పోరాటం తోనే దేశవ్యాప్త కుల గణన జరుపుటకు ప్రధాని మోడీ, బిజెపి ప్రభుత్వం అంగీకరించిందని ఐ ఎన్ టి యు సి సంగారెడ్డి పటాన్ చెరువు పట్టణ అధ్యక్షులు కోల్కూరీ నరసింహారెడ్డి అన్నారు. పటాన్ చెరువు పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా పటాన్ చేరు పట్టణం లోనీ ప్రభుత్వ ఆసుపత్రి లో కేక్ కటింగ్ చేసి రోగులకు బాలింతలకు వృద్ధులకు పండ్లు బ్రెడ్ల పంపిణీ చేశారు. అనంతరం సంగారెడ్డి జిల్లా ఐఎన్టియుసి పటాన్ చెరువు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోల్కూరీ నర్సింహారెడ్డి మాట్లాడుతూ... దేశంలో నెలకొన్న నిరుద్యోగం, కులాల మతాల మధ్య తారతమ్యం, మతాల మధ్య విద్వేషం పెరిగిన నేపథ్యంలో పూర్తిగా రూపుమాపి దేశ సమగ్రతను కాపాడడానికి భారత్ జోడో యాత్ర రూపంగా పార్లమెంట్లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పదివేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారని అన్నారు. మాజీ ప్రధానులు జవహర్ లాల్ నెహ్రూ, శ్రీమతి ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ ముందు చూపుతో సంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ ప్రైవేటు పరిశ్రమలు పారిశ్రామిక వాడలు తాగు సాగునీరు ప్రాజెక్టులు అంతర్జాతీయ స్థాయి వైద్య విద్య సంస్థలు నెలకొల్పడంతో ఉమ్మడి జిల్లాలోని లక్షలాదిమందికి ఉపాధి కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ది అని అన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కులగణన బీసీ రిజర్వేషన్లు ఆమోదించేటట్లు చేయడం తో పార్లమెంట్ లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర బిజెపి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు రాగా దేశవ్యాప్త కులగనను బిజెపి మోడీ ప్రభుత్వం అంగీకరించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వానికి అండగా ఉండడానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ పీసీసీ కార్యదర్శి మతిన్, పట్టణ ఉపాధ్యక్షులు యువరాజ్ మోరే, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్లేష్ యాదవ్, రాజశేఖర్ రెడ్డి, సతీష్, అక్షిత్, హన్మంతు, ప్రవీణ్, పాల్గొన్నారు

# ఏరులై పారుతున్న డ్రైనేజీ

- పట్టించుకోని మున్సిపల్ అధికారులు



**అమీన్ పూర్ జూన్19 (సిరిన్యూస్) :** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శివాలయం కమాన్ కూడలి నుండి నిత్యం వేలాది మంది ప్రయనిస్తు ఉంటారు, కూడలి లో డ్రైనేజ్ మ్యాన్ హోల్ పొంగి కూడలి పరిసరాలు మొత్తం మురుగు నీటితో నిండి దుర్వాసన వెదజల్లుతు ఉంటే అటువైపు వెళ్లే ప్రయాణికులు ముక్కలకు బట్ట కట్టుకొని ఇబ్బందులు పడుతు వెళ్తున్నారు, మున్సిపల్ అధికారులు, మండల అధికారులు మండలానికి సంబంధించిన ప్రతి ప్రభుత్వ అధికారి, ప్రజా ప్రతినిధులు అటువైపే నుండే వెళ్తుంటారు, ఇది ఈ ఒక్కరోజు సమస్య కాదు, నిత్యం ఇట్లాగే పొంగిపొర్లుతూ ఉంటుంది, ఈ సమస్య ఎవరికీ కనబడత లేద అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు, రెండవ శ్రీశైలం అని పిలవబడె బీరంగూడ భ్రమరాంబికమల్లికార్జున స్వామి ఆలయానికి నిత్యం భక్తులు ఎంతో పవిత్రంగా ఈ దారినుండి మడిగట్టుకుని పవిత్రంగ వెళ్లే భక్తులకు ఎంతో ఇబ్బందికరంగా మారిందని వాపుతున్నారు మున్సిపల్ అధికారులు విషయంపై శ్రద్ధ వహించి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

# జిన్నారం మండలానికి రాణి రైతుభరోసా

**జిన్నారం, జూన్ 19 (సిరి న్యూస్) :** పటాన్ చెరు నియోజకవర్గంలోని పంట పెట్టుబడి సాయం కోసం రైతులకు అందించే పంట సాయం రైతు భరోసా వెంటనే అమలు చేయాలని టిఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షులు ఆది రామకృష్ణ గురువారం రాళ్ళకత్వ గ్రామంలో రైతులతో కలిసి పంట పొలంలో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో పంట సాయం ముందుగానే వచ్చేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పటాన్చెరు నియోజకవర్గ రైతులపై పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు పంట సాయం అందకపోవడంతో రైతులు వడ్డీ వ్యాపారుల దగ్గర అప్పులు చేసి నష్టపోతున్న పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే జిన్నారం మండల రైతులకు రైతు భరోసా అందించాలని లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన ధర్నాలు చేస్తామని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతులు కుమార్ యాదవ్ నర్సింలు రాయిని శ్రీను బలేషే ఒగ్గు శ్రీను జింక రాహుల్ గణేష్ కుమార్ ప్రసాద్ ప్రవీణ్ శ్రీధర్ యోజన సంఘం నాయకులు పాల్గొన్నారు



# ఎంఆర్ఎఫ్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తా

- ఎంఆర్ఎఫ్ నూతన అధ్యక్షుడు కొత్తగొల్ల చంద్రశేఖర్



**సదాశివపేట. జూన్ 19 (సిరి న్యూస్) :** సదాశివపేట మండలంలోని గొల్లగూడెం గ్రామంలో MRF కంపెనీలో నూతనంగా గెలిచిన కెపిఎస్ యూనియన్ అధ్యక్షులు కొత్త గొల్ల. చంద్రశేఖర్ గ్రామ నాయకులు జగదీశ్వర్ ముదిరాజ్ . కొల్కోరి రాజు ఆధ్వర్యంలో టపాసులు కాల్చుతు ఘనంగా స్వాగతం పలుకడం జరిగింది. శాలువా పూలదండతో సన్మానించడం జరిగింది. జగదీశ్వర్ రాజు మాట్లాడుతూ శేకర్ సేవలు ఎంఆర్ఎఫ్ కంపెనీకి మాత్రమే పరిమితం కాకుండా మిగతా కంపెనీలకు విస్తరించి కార్మికులకు ప్రజలకు ఆయన సేవలు ఎంతో అవసరమని పేర్కొనడం జరిగింది. అదేవిధంగా KPS అధ్యక్షులు శేఖర్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలు కానీ ప్రజల సమస్యలు కానీ పరిష్కరిస్తానని తెలియజేయడం జరిగింది. తనతో కానీ సమస్యలు ఏవి ఉన్నా అధికార పార్టీ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి దృష్టికి సమస్యలు తీసుకపోయి పరిష్కరిస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెపిఎస్ యూనియన్ నాయకులు గ్రామ పెద్దలు యువకులు ప్రజలు కార్మికులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎస్సీ వెల్ఫేర్ డీడీ అఖిలేష్ రెడ్డిని కలిసిన గిరిజన సంఘ నాయకులు



**సంగారెడ్డి మున్సిపాలిటీ (సిరి న్యూస్) :** ఎస్సీ ఎస్టీ బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల 2023-24, 2024-25, బకాయిలు రూ. 154 కోట్లను విడుదల చేయాలని గురువారం నాడు సోషల్ వెల్ఫేర్ డిడి, అఖిలేష్ రెడ్డి గారికి విద్యార్థుల తల్లి దండ్రులు, దళిత గిరిజన సంఘాల నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు.. ఎస్సీ ఎస్టీ బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల విద్యా సంవత్సరం 2023-24, 2024-25 బకాయిలు రూ॥ 154 కోట్లను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్రంలో 210 స్కూళ్లలో చదువుచున్న ఎస్సీ ఎస్టీ పేద విద్యార్థులకు ప్రభుత్వం 2 ఏండ్లుగా విద్యార్థుల ఫీజులు చెల్లించకపోవడంతో యాజమాన్యం ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఈ నెల 20 వరకు పాఠశాలలు తెరిచే పరిస్థితి లేదని తెలుపడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటూ పాఠశాలలు తెరిచి 6 రోజులు గడుస్తున్నా ప్రభుత్వ నుంచి వచ్చే బకాయిల కారణంగా విద్యార్థులకు పాఠశాలలకు రావద్దని తెలిపారు. ప్రభుత్వం నుంచి రావల్సిన బకాయిలు రూ॥ 154 కోట్లు వెంటనే మంజూరు చేయించవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మానిటరింగ్ మెంబెర్ పంబాల దుర్గాప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు రవీందర్ నాయక్, పద్మ, మంజుల, లక్ష్మాన్, సంతోష్, బాబులల్, శ్రీనివాస్, సురేష్ మమతా తదితరులు పాల్గొన్నారు..

# మెప్మా ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్

**సంగారెడ్డి మున్సిపాలిటీ (సిరి న్యూస్) :** సంగారెడ్డి మునిసిపాలిటి లో 100 రోజుల కార్యాచరణ లో బాగంగా 18వ రోజు గురువారం మార్కెట్ జరిగే ప్రాంతంలో మెప్మా ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ ని జిల్లా కలెక్టర్ సందర్శించారు .స్వయం సహాయక బృంద సభ్యులు, స్ట్రీట్ వెండార్స్ వారి యొక్క ఫుడ్ ప్రొడక్ట్స్ స్వయంగా చూసి అభినందనలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) శ్రీ చంద్రశేఖర్ ,మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి మెప్మా పిడి గీత , బీ ఎం సి ,మునిసిపల్ మేనేజర్, టిఎంసి , వార్డ్ ఆఫీసర్స్ ,మునిసిపల్ శానిటేషన్ జవాన్ లు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు..